www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా సీహెచ్‌సీ లో యోగా సాధన ప్రారంభం

**ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ప్రశాంతత లక్ష్యంగా యోగా సాధన**



**వేంపల్లె,జూన్11.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), వేంపల్లిలో యోగా సాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ప్రతిరోజూ నిర్వహిస్తున్న ఈ యోగా కార్యక్రమంలో వైద్యులు, స్పెషలిస్టు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, రోగులు మరియు వారి సహాయకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని వైద్యులు పేర్కొన్నారు. యోగాంధ్ర--2026 నోడల్ అధికారి డా. ఎస్.ఎస్. రజత ఆధ్వర్యంలో, వైద్య సూపరింటెండెంట్ డా. సునీత పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులు మరియు సాధారణ ప్రజలకు యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 వరకు ప్రతిరోజూ యోగా సాధన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలందరూ యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ అధికారులు, పారామెడికల్ సిబ్బంది, రోగులు, వారి సహాయకులు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాయచోటిలోని ఎన్జీవోహంలో ఏపీ జెఎసి అమరావతి ఉద్యోగుల సమావేశం

**ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని వాపోయిన ఉద్యోగులు**

**పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి అయ్యారు ను తక్షణమే ప్రకటించాలని డిమాండ్**

**జిల్లా అధ్యక్షుడు నరసింహ కుమార్**




**రాయచోటి,జూన్11.అక్షర టైమ్స్:-** రాయచోటిలోని ఎన్జీవోహంలో ఏపీ జెఎసి అమరావతి ఉద్యోగుల సమావేశం.ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని వాపోయిన ఉద్యోగులు.పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి అయ్యారు ను తక్షణమే ప్రకటించాలని డిమాండ్. జిల్లా అధ్యక్షుడు నరసింహ కుమార్ మాట్లాడుతూ.. డిఎ, పిఆర్సి, ఎస్ఎల్ తదితర బకాయిలు పెండింగ్ డిఎ వెంటనే చెల్లించాలి.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.రిటైర్డ్ ఉద్యోగులకు క్వాంటం ఆఫ్ పెన్షన్ ను పునరుద్ధరించాలి కేంద్ర ప్రభుత్వం మహిళ ఉద్యోగులకు ఇస్తున్న రెండు సంవత్సరాలు చైల్డ్ కేర్ లీవ్ ను రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు కూడా అమలు చేయాలి ఉద్యోగికి రావాల్సిన బగాయిలను పేస్లిప్ లో చూపించాలి.పొదుపుచర్ల లో భాగంగా ఉద్యోగులందరికీ ఐదు రోజులు పని దినాలు అమలు చేయాలి.సరెండర్ లీవ్ లు ఎప్పటికప్పుడు చెల్లించాలి.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు.డిఎ, పిఆర్సి, ఎస్ఎల్ తదితర బకాయిలు పెండింగ్ డిఎ వెంటనే చెల్లించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.రిటైర్డ్ ఉద్యోగులకు క్వాంటం ఆఫ్ పెన్షన్ ను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం మహిళ ఉద్యోగులకు ఇస్తున్న రెండు సంవత్సరాలు చైల్డ్ కేర్ లీవ్ ను రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు కూడా అమలు చేయాలి ఉద్యోగికి రావాల్సిన బగాయిలను పేస్లిప్ లో చూపించాలని పొదుపుచర్ల లో భాగంగా ఉద్యోగులందరికీ ఐదు రోజులు పని దినాలు అమలు చేయాలి.సరెండర్ లీవ్ లు ఎప్పటికప్పుడు చెల్లించాలి.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**మాల మాదిగ యానాదులకు ప్రభుత్వ భూములు పంచాలి,లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం**

**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోసాల దేవి**

**వ్యవసాయ కార్మిక సంఘం, రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీడిమాండ్**





**పుల్లంపేట,జూన్11.అక్షర టైమ్స్:-** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం కరివేపాకు రాసపల్లి ఎస్టీ గ్రామ ప్రజలతో పుల్లంపేట మండలం లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటు చేయడమైనది. పుల్లంపేట మండల ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా చేయడమైనది ఈ సందర్భంగా హాజరైన ఎం జయరామయ్య,రైల్వే కోడూరు నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి, రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోసాల దేవి, ఎం శాంతయ్య కాంగ్రెస్ పార్టీ.ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్, రైల్వే కోడూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణపాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం ఆంధ్రప్రదేశ్లో మాత్రమే పెరిగిన గ్యాస్, పేట్రోల్,డీజిల్ ఆకాశాన్ని అంటే విధంగా ఈరోజు పాలకులు పరిపాలుస్తున్నారు, దేశంలో మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచే విధంగా ఈ బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈరోజు పుల్లంపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిరసన,కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ బడుగు బలహీన వర్గాలు సుఖంగా జీవించాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమేనని, దీనికి పరిష్కారం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవడమే మన ముందున్న కర్తవ్యం అని భావించి దేశ ప్రజలందరూ గమనించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దరించి తిరిగి కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే రాష్ట్రంలో మాల, మాదిగ ఎస్టీలు జీవితాలలో ఎలాంటి మార్పు రావడంలేదని ఎస్సీ,ఎస్టీ గ్రామాల పైన ప్రజల పైన ప్రభుత్వాలకు సంబంధించిన అధికారులకి ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వారు ఇప్పటికీ పేదలగానే మామిడి తోటలో దగ్గర ఇటుక బట్టీల దగ్గర జీవనం సాగిస్తున్నారని వారి పిల్లలకు చదువులు వారి స్థితిగతులపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదని రోజువారి కూలీ తప్ప వాళ్లకు జీవనాధారం ఏది లేదని ఎస్టీ గ్రామంలో నివసిస్తున్న వారికి రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి ఇచ్చి వారిని ఆదుకోవాలని ఆర్ రాస పల్లి గ్రామం రెవెన్యూ సర్వేనెంబర్ 585 లో ఎస్టీల కోసం గతంలో పది సంవత్సరాల క్రితం సబ్ డివిజన్ చేసి ఆ భూమిని నేటికీ వారికి పంచకపోవడం చాలా విడ్డూరంగా ఉందని వారు తెలియజేశారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వారు స్పందించి ఆ భూమిని పేదవాల్లను గుర్తించి వాళ్లకు పంచాలి లేనిపక్షంలో పేదలను కలుపుకొని పుల్లంపేట మండలంలో భారీ ఎత్తున కార్యక్రమాలు ఉద్యమాలు చేస్తామని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు రోజురోజుకు విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారని పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించాలని రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నా మరియు రాస్తరోకలను జయప్రదం చేయాలని కోరడమైనది కార్యక్రమంలో పాల్గొన్నవారు రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లికా వెంకటరమణ సంఘం నాయకులు మోడీ సుబ్బరాయుడు కృష్ణవేణి కళ్యాణి లక్ష్మయ్య శ్రావణి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం



**వారి సంక్షేమమే నాయకత్వానికి తొలి ప్రాధాన్యం**

**రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి సుగువాసి**





**మదనపల్లి,జూన్11.అక్షర టైమ్స్:-** మదనపల్లిలోని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా , రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ,కడప జిల్లా టిడిపి అధ్యక్షులు బుపేష్ రెడ్డి పరిశీలకులు దినేష్ రెడ్డి పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ , శ్రీరామ్ చినబాబు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం, రానున్న కార్యక్రమాలపై నాయకత్వం దిశానిర్దేశం చేసింది. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశయాల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అంకితభావమే పార్టీ విజయాలకు మూలస్తంభమని కొనియాడారు. నాయకత్వం కార్యకర్తల సమన్వయంతో రాజంపేట పార్లమెంట్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుదామని సంకల్పించారు. కార్యకర్తే నాయకుడి బలం ఐక్యతే విజయానికి మార్గం ప్రజాసేవే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం పార్టీ జెండాను మోసేది చేతులు కాదు. సిద్ధాంతాలను హృదయంలో మోసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి నిజమైన శక్తి

# ఆర్ఎంపి వైద్యశాలలను ఆకస్మిక తనిఖీలు చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్



**బ్రహ్మంగారిమఠం,జూన్11.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఉన్న ఆర్ఎంపి వైద్యశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అన్ని నియోజకవర్గాలలో ఆర్.ఎం.పి వైద్యశాలలను తనిఖీ చేపట్టాలని జిల్లా డీఎంహెచ్వో ఇచ్చిన ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న బ్రహ్మంగారిమఠం బి కోడూరు మైదుకూరు ప్రాంతాలలో ఆర్.ఎం.పి వైద్యశాలలను తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న మందులను పరిశీలించారు. పబ్లిక్ లో డాక్టర్ అనే పేరును వాడరాదని ఆర్.ఎం.పి వైద్యం చేసేవారు వారి పేరు వెనుక డిగ్రీ పట్టాలను మెన్షన్ చేసుకోవాలని ప్రజలకు వైద్య సేవలు మాత్రమే అందించాలని వారికి ఇంజక్షన్లు సెలైన్ బాటలు యాక్సిడెంట్ కేసులు వంటి ఆర్ఎంపి వైద్యాధికారులు ట్రీట్మెంట్ ఇవ్వొద్దని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు స్థానికంగా ఉండే మరియు సీరియస్ కేసులు అయితే పొద్దుటూరు, కడప వంటి కేంద్రాలక పంపించే విధంగా చూడాలని ఆర్.ఎం.పి వైద్యులకు సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమం డి యం ఌ హెచ్ ఓ ఆదేశాల మేరకు, డిప్యూటీ డి యం & హెచ్ ఓ మరియు ప్రాధమిక వైద్యాధికారి సంపత్, హెల్త్ అసిస్టెంట్ తిప్పన మాధవ నాయుడు ఆధ్వర్యంలో ప్రధమ చికిత్స కేంద్రాల ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది అని తెలిపారు.

# ఘనంగా శశిభూషన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



**వేంపల్లె,జూన్11.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషన్ రెడ్డి జన్మదిన వేడుకలను వేంపల్లిలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ... నర నరాన జాతీయవాదాన్ని, కణ కణాన దేశభక్తిని నింపుకుని, నమ్మిన సిద్ధాంతం కోసం గత 33 సంవత్సరాలుగా బీజేపీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు శశి భూషన్ రెడ్డి అని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై అనేక కార్యక్రమాలు నిర్వహించి బీజేపీని బలోపేతం చేసిన ఘనత ఆయనదని పేర్కొన్నారు. తనలాంటి ఎంతోమందిని పార్టీలోకి తీసుకువచ్చి నాయకులుగా తీర్చిదిద్దిన వ్యక్తి శశి భూషన్ రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, మునగల చంద్ర, వైద్యులు జోయెల్ వెస్లీ, సురేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ దాసరి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ం

# బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఆది శ్రీకాంత్



**బద్వేల్,జూన్11.అక్షర టైమ్స్:-** బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఆది శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు రోగులకు నాణ్యమైన చికిత్స అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్ ఆది శ్రీకాంత్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# ప్రధమ చికిత్స కేంద్రాలు- ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ





**బద్వేల్,జూన్11.అక్షర టైమ్స్:-** బద్వేల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని నంది పల్లె, చింతలచెరువు లోని శ్రీ లక్ష్మీ, వెంకట సుధ, శశి ,అమీర్, రమణయ్య ప్రధమ చికిత్స కేంద్రాలు, పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రి గోపాలకృష్ణ ఆసుపత్రులను తొట్టిగారిపల్లె వైద్య అధికారులు రాజేష్ కుమార్, శశివర్ధన్ రెడ్డిలు గురువారం తనిఖీలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, ప్రధమ చికిత్స కేంద్రాలు, ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని, అనంతరం వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలన్నారు. వీరు సూది, సెలైన్ ,షుగరు, రక్త పరీక్షలు, గ్యాస్ పెట్టడం, హై యాంటీబయాటిక్ మందులు వాడకూడదన్నారు. వీటిని అతిక్రమించి వాడితే చట్టపరమైన కఠిన చర్యలతో పాటు ఆ కేంద్రాన్ని సీజ్ చేస్తామన్నారు.అలాగే ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. అలాగే గోపాలకృష్ణ ఆసుపత్రిని తనిఖీ చేసి, వైద్యులు గోపాలకృష్ణయ్యను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి.వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్ధన్ రావు, శ్రీరామయ్యలు పాల్గొన్నారు.

## జగన్ పిలుపుతో ఆదోనిలో నిరసన జ్వాలాలు - భారీబైక్ ర్యాలీకి సన్నాహాలు

వైయస్సార్సీపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో నేడు భారీ బైక్ ర్యాలీ



**ఆదోని,జూన్11.అక్షర టైమ్స్:-** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహిస్తున్న "వెన్నుపోటుకు రెండేళ్లు " భారీ నిరసన బైక్ కి ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కన్వీనర డి. సుర్వరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదోని వైయస్సార్సీపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించే భారీ నిరసన బైక్ ర్యాలీకి నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఉదయం 9 గంటలకు ఆదోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జరిగిన అన్యాయాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని డిసూర్పురాజు కోరారు.


## ఎస్సీ సంక్షేమ సంఘంలోకి 30 కుటుంబాల చేరిక

జై భీమ్ నినాదాలతో మారుమోగిన సాయినాథపురం



**మైదుకూరు,జూన్11.అక్షర టైమ్స్:-** వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు పుర పాలక సంఘం పరిధిలోని సాయినాథపురం కొత్తకొట్టలు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా అడుగులు వేస్తున్న ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విలియమ్ కలమలమిట్ట ఆధ్వర్యంలో గురువారం సుమారు 30 కుటుంబాలు సంఘంలో చేరాయి. ఈ సందర్భంగా విలియమ్ కలమలమిట్ట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సంఘంలో చేరిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, కొత్తకొట్టాలులో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపైన, మౌలిక వసతుల సాధన కోసం తాము అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే అక్కడ నివాసం ఉంటున్న నిరుపేద ప్రజలకు తప్పకుండా ప్రభుత్వ ఇంటి పట్టాలు వచ్చే వరకు అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఒక 'వీరనారి'గా నడుము బిగించి, తమ హక్కుల సాధన కోసం చైతన్యంతో అడుగు ముందుకు వేయాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల గురించి అందరూ చర్చించుకోగా, ఆ ప్రాంతమంతా "జై భీమ్" నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో పసల సంతోషి, ఉప్పలపాటి సుందరమ్మ, గొల్లపల్లి సంతోషి, నాగులారం కుమారి, పందింటి మేరీ, ఉప్పలపాటి మరియమ్మ, ఉప్పలపాటి హేమ, గొల్లపల్లి ప్రోధనమ, పసల మేరి, పసల రాణి, సింగమల దేవక్క, పిల్లి సారమ్మ, మాణిక్యమ్మ, కుమారి (గౌసియా), జేస్తాది రుతు, జెస్తాది రాజమ్మ, గుడిమే సరస్వతి వంటి వీరనారిమణులతో పాటు పసల దానం, పసల కళ్యాణ్, పసల చిన్నపుల్లయ్య, లంకల శంకర్ యాదవ్, గొల్లపల్లి వినోద్, ఉప్పలపాటి భాస్కర్, నాగుల రాముడు, పసల విజయ్, పసల అజయ్, జమ్మయ్య, జేస్తాది దానం, జేస్తాది చిన్న ఓబులేసు, గుడిమే మోషన్, ఉప్పలపాటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జేబులో పట్టే మల్టీప్లగ్



ఇంట్లో ఎన్నెన్నో గాడ్జెట్స్ వాడుతుంటాం. దాంతో ఎప్పుడూ పవర్ సాకెట్స్ కొరత ఉంటుంది. ఒక్కో పరికరానికి ఒక్కోరకం ప్లగ్ అవసరం పడుతుంది. అలాంటి సమయంలో.. జీఎం కంపెనీ అందిస్తున్న ఈ 3 పిన్ 6 ఏఎంపీ యూనివర్సల్ మల్టీప్లగ్ ట్రావెల్ అడాప్టర్ మంచి ఆప్షన్. ఇది కేవలం ఇంటికే కాదు, ప్రయాణాలకు కూడా పర్‌ఫెక్ట్‌గా సూటవుతుంది. స్టూడెంట్స్‌కి, ఎప్పుడూ ప్రయాణాలు చేసేవారికి, ఇంట్లో ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, నైట్ ల్యాంపులు లాంటివన్నీ ఒకే దగ్గర కనెక్ట్ చేయాలనుకునే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యూనివర్సల్ కనెక్టివిటీ దీంట్లో ప్రత్యేకత. ఇందులో రెండు ఇంటర్నేషనల్ సాకెట్స్ ఉంటాయి. అంటే.. విదేశాల నుంచి తెచ్చుకున్న ఫోన్ చార్జర్లు, కెమెరా చార్జర్లు లాంటివి కూడా దీనికి ఈజీగా కనెక్ట్ చేయొచ్చు. ఈ అడాప్టర్‌లో ఇన్-బిల్ట్ సర్జ్ ప్రొటెక్టర్ ఉంది. వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులు ఉన్నా.. మీ ఖరీదైన ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్‌కి ఎలాంటి డ్యామేజ్ కాదు. ఇది చాలా కాంపాక్ట్, లైట్‌వెయిట్ కూడా. దీన్ని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎక్కడైనా వాడొచ్చు.

ధర: రూ. 250

దొరుకు చోటు: అమెజాన్, ఫ్లిప్‌కార్ట్

చిన్న ల్యాంప్.. ఎన్నో పనులు!

ఇంట్లో ఒక ఎమర్జెన్సీ లైట్ కచ్చితంగా ఉండాలి. ఎందుకంటే.. రాత్రిపూట కరెంటు పోయినా, ఏదైనా రిపేర్ చేయాల్సి వచ్చినా.. అది లేకుంటే కష్టంగా ఉంటుంది. అయితే, మార్కెట్‌లో ఎమర్జెన్సీ లైట్ అనగానే ఎన్నెన్నో మోడల్స్ కనిపిస్తాయి. కానీ, వాటన్నిటిలో ఈ లైట్ వేరు. ఇదో రీచార్జబుల్ క్యాంపింగ్ ల్యాంప్. చూసేందుకు చిన్నదే అయినా, చేసే పనులు మాత్రం ఎన్నో! తక్కువ బడ్జెట్‌లోనే మన అవసరాలన్నిటినీ తీర్చేస్తుంది. ఈ వాటర్‌ప్రూఫ్ ఎల్‌ఈడీ టెంట్ లైట్ పాతకాలం నాటి వింటేజ్ డిజైన్‌లో ఉంటుంది. అవసరం కోసమే కాదు.. ఇంటి అలంకరణకూ వాడొచ్చు. టెంట్ లోపల్నో, ఇంటి హాల్‌లోనో దీన్ని హుక్‌కి తగిలిస్తే అద్భుతంగా కనిపిస్తుంది. దీంట్లో మూడు రకాల లైట్ మోడ్స్ ఉన్నాయి. తక్కువ కాంతితో వాడితే.. 8 గంటల వరకు, ఎక్కువ కాంతితో వాడితే.. 2 గంటల వరకూ పనిచేస్తుంది. దీని వార్మ్ లైట్ కాంతి కంటికి ఇబ్బంది కలిగించదు. దీనికి ఉన్న హుక్ డిజైన్ కారణంగా.. టెంట్‌కి, బ్యాగుకి, ఎక్కడైనా సులభంగా తగిలించుకోవచ్చు. ఇందులో ఇన్-బిల్ట్ రీచార్జబుల్ బ్యాటరీ ఉంది. పదేపదే బ్యాటరీలు మార్చాల్సిన అవసరం ఉండదు. కేవలం 2 గంటల్లోనే పూర్తిగా చార్జ్ అవుతుంది. వాటర్-రెసిస్టెంట్ ఫీచర్ వల్ల, వర్షంలో, మంచులో ఉన్నా లైట్ పాడవ్వదు. కింద పడిపోయినా పగిలిపోకుండా, డ్యూరబుల్‌గా ఉంటుంది.

ధర: రూ. 600

దొరుకు చోటు: అమెజాన్, ఫ్లిప్‌కార్ట్

కళ్లకు కూల్ ట్రీట్‌మెంట్!

ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకు ఏదో ఒక స్క్రీన్ చూస్తూనే ఉంటున్నాం. కంప్యూటర్‌లో ఆఫీస్ పని, ఇంట్లో టీవీ, బయట మొబైల్.. దీంతో మన కళ్లు చాలా త్వరగా అలసిపోతున్నాయి. కళ్ల కింద నల్లటి వలయాలు, కళ్లు ఎర్రబడటం, నొప్పి రావడం లాంటి సమస్యలు సర్వసాధారణమై పోయాయి.

# మధుమణి ఆసుపత్రి ఉచిత శస్త్ర చికిత్సల సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్

37 వ ఉచిత శస్త్ర చికిత్సల శిబిర కరపత్రాలు విడుదల చేసిన మంత్రి ఫరూక్

జులై 20 నుండి 26 వ తేదీ వరకు వారం రోజులపాటు 50 లక్షల రూపాయల విలువ చేసే 100 శస్త్ర చికిత్సలు నిర్వహిస్తాం: డాక్టర్ మధుసూదనరావు

వారం రోజులు ఉచిత ఓపిడి సేవలు మరియు మందుల పంపిణీ: డాక్టర్ మణిదీప్



**నంద్యాల,జూన్11.అక్షర టైమ్స్:-** మధుమణి ఆసుపత్రి ఆధ్వర్యంలో గత 36 సంవత్సరాలుగా ప్రతిఏటా నిర్వహిస్తున్న ఉచిత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సల ఉచిత వైద్య శిబిరం ఈ ఏడాది నిర్వహించే శిబిరం కరపత్రాలను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జూలై 20 నుండి 26వ తేదీ వరకు వారం రోజులపాటు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహిస్తున్నారు. కరపత్రాల విడుదల సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నిరుపేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ మధుసూదనరావు సేవలు ఆదర్శనీయమని ప్రశంసించారు. నంద్యాల వైద్యులు అనేకమంది విస్తృత సేవలు అందించడం హర్షనీయమన్నారు.ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ మణిదీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారం రోజులలో 50 లక్షలు విలువచేసే 100 శస్త్ర చికిత్సలు నిరుపేదలకు ఉచితంగా చేస్తామని, వారం రోజులు ఉచిత ఓపిడి సేవలు మందులు కూడా ఉచితంగా అందజేస్తామని అన్నారు. తమతో పాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ ఈఎన్టి వైద్యులు చెన్నైకి చెందిన డాక్టర్ కైలాస్ స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, బెంగళూరుకు చెందిన దీపక్ హల్దిపూర్, డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ మంజునాథ్,డాక్టర్ హర్షద్, విజయవాడకు చెందిన డాక్టర్ విద్యాసాగర్, కరీంనగర్ డాక్టర్ శ్రీపతి నాయుడు, హైదరాబాద్ కు చెందిన డాక్టర్ తేజస్వి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రోహిత్ శస్త్ర చికిత్సలు చేస్తారని, ఈ ఆపరేషన్లకు అవసరమైన అనస్తీసియా ప్రముఖ మత్తు మందు వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మాధవి డాక్టర్ వంశీ సేవలందిస్తారని తెలిపారు. కేవలం నిరుపేదలు అయిన వారికి మాత్రమే చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ తో పాటు డాక్టర్ మధుసూదనరావు, . కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, డాక్టర్ మణిదీప్ ,తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## బీసీలకు వలపన్ని తామే చిక్కిరి!



కాంగ్రెస్ పార్టీ తీరును చూసి ఒక్కోసారి నమ్మశక్యం కాని ఆశ్చర్యం కలుగుతుంది. ఉదాహరణకు, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ప్రస్తుత 23 శాతం నుంచి 42 శాతానికి పెంచగలమనే హామీని ఇవ్వాలనే ఆలోచన ఆ పార్టీలోని ఏ మేధావికి కలిగినట్టు? అవి పార్టీ మేనిఫెస్టోలోని ఆర్థిక, పరిపాలనాపరమైన హామీల వంటిది కాదు. చట్టాన్ని మార్చితే తప్ప అమలు కాదు. అట్లా చట్టాన్ని కేంద్రం తప్ప రాష్ట్రం మార్చలేదు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా కేంద్రం సైతం మార్చటం సాధ్యం కాదు. లోగడ కొన్ని రాష్ట్రాలు ప్రయత్నించగా కోర్టులలో నిలవలేదు. ఈ విషయాలన్నీ ఇప్పుడు కొత్తగా కనుగొని రాస్తున్నవి కాదు. కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలకు తెలుసు. ప్రభుత్వాధికారులకు తెలుసు. న్యాయవాదులకు తెలుసు. బీసీ నాయకులకు కూడా తెలుసు. అయినప్పటికీ ఆ మాటను కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎందుకు చేర్చినట్టు? విషయాలు తెలిసినవారు వలదని వారించినా ఆ పని ఎందుకు చేసినట్టు? అటువంటి సూచన చేసిన మేధావి, లేదా మేధావులు ఎవరై ఉంటారు? వారికి పరిస్థితి తెలియదని భావించలేం. విడిగా కామారెడ్డి డిక్లరేషన్ రచయితలు ఎవరో తెలియదు గాని, మేనిఫెస్టో కమిటీ పేర్లు మాత్రం అందులోని మూడవ కవర్ పేజీలో ఉన్నాయి. కమిటీ అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు. ఆయన ఉన్నత విద్యావంతుడే గాక ఢిల్లీ యూనివర్సిటీ నుంచి, బీఏ ఎల్ఎల్‌బీ చేశారు. కొంతకాలం హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. అందువల్ల, రిజర్వేషన్ల హెచ్చింపుతో సంబంధం గల చట్టపరమైన కోణాలు ఆయనకు తప్పక తెలిసి ఉండాలి. తను గాక కమిటీకి ఒక ఉపాధ్యక్షుడు, 20 మంది సభ్యులు ఉన్నారు. అందరూ ప్రముఖులే. వారిలో కొందరు బడుగువర్గాల వారు. కామారెడ్డి డిక్లరేషన్ తయారుచేసినవారి పేర్లు కూడా తెలిస్తే బాగుండేది. తెలియదు గనుక వదిలివేద్దాం. మొత్తం మీద ఈ విధంగా బీసీలకు బుద్ధిపూర్వకంగా వలపన్నటమనే పని దశలు దశలుగా జరుగుతూ వచ్చిందన్నది స్పష్టం. మొదటిది, ఈ ఆలోచన ఒరిజినల్‌గా హైదరాబాద్‌లోనో, ఢిల్లీలోనో ఎవరికి వచ్చిందన్నది. రెండు, సదరు ఆలోచనను హైదరాబాద్‌లో, ఢిల్లీలో ఒరిజినల్‌గా ఆమోదించిన బాధ్యులు ఎవరన్నది. మూడు, ఆ మాటను కామారెడ్డి డిక్లరేషన్‌లో చేర్చటానికి ముందు చర్చించి, ఆమోదించినవారు ఎవరన్నది. నాలుగు, వివిధ డిక్లరేషన్లు అన్నీ కలిపి అంతిమంగా 'అభయహస్తం మేనిఫెస్టో'ను ప్రకటించినప్పుడు మేనిఫెస్టో కమిటీ బీసీ రిజర్వేషన్ల హెచ్చింపు సాధ్యాసాధ్యాల గురించి చర్చించిందా? చర్చిస్తే ముఖ్యంగా చట్టపరమైన సాధ్యాసాధ్యాలు చర్చకు వచ్చాయా? చర్చించి ఉంటే ఏమి భావించారన్నది. ఇప్పుడు రాష్ట్ర హైకోర్టులో ఎదురైన పరిస్థితి దృష్ట్యా ఎవరైనా జర్నలిస్టులు కామారెడ్డి డిక్లరేషన్ తయారీదారులను, మేనిఫెస్టో కమిటీ పెద్దలను, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినాయకులను, కేంద్ర అధినాయకులను ఆయా విషయాలపై ఇంటర్వ్యూలు చేయగలిగితే బీసీలకు, ప్రజలకు చాలా తెలుస్తాయి. దీనిగురించి ఇంత చర్చించి ఇన్ని ప్రశ్నలు లేవనెత్తటం ఎందుకంటే, ఓట్ల కోసం ఇటువంటి అసాధ్యపు హామీని తెలిసి కూడా ఇవ్వటం ఒక పథకం వంటిది. ఒక ఆపరేషన్ వంటిది. నేర్పుగా, ఓర్పుగా ఒక వల పన్నటం వంటిది. కనుక, సదరు ఆపరేషన్ మొదటినుంచి చివరి వరకు ఏ విధంగా సాగిందనే విషయం ప్రజలకు వెల్లడి కావాలి. ఇది ఒకఆశను హత్య చేయటంపై అపరాధ పరిశోధన వంటిది. మేనిఫెస్టోలో సాధారణంగా మూడు విధాలైన హామీలుంటాయి. ఆర్థికపరమైనవి, పరిపాలనా సంబంధమైనవి, చట్టాలతో నిమిత్తం గలవి. హామీలు అన్నీ అమలవుతాయని ప్రజలేమీ భావించరు. తమ అనుభవంలో అనేక పార్టీల అనేక హామీలను చూశారు గనుక. హెచ్చుతగ్గులు ఎ ప్పుడూ ఉంటాయి. కానీ కొన్ని హామీలు ముఖ్యంగా మారి ప్రజల మనసుకు ఎక్కుతాయి. అదిగాక, మేనిఫెస్టోలను, హామీలను వారు ఒకప్పటి వలె గాక, తమకు చైతన్యాలు పెరిగిన కొద్దీ, జీవితావసరాలు పెరిగిన కొద్దీ ఎక్కువగా పట్టించుకుంటున్నారు. అది వారి ఓటింగ్ సరళిపై ప్రభావం చూపుతున్నది. ఇదంతా విషయానికి సాధారణ కోణం కాగా, ఆర్థికపరమైన, పరిపాలనాపరమైన హామీల అమలులో వైఫల్యం కన్న, రిజర్వేషన్లు పెంచటంలోని వైఫల్యం అనేక రెట్లు ప్రభావం చూపుతుంది. ఎందుకంటే, మొదటి రెండు అమలుకావటం లేదా కాకపోవటం వల్ల ఓటర్లకు వ్యక్తిగతంగానో, చిన్న సమూహాలకో, ఒక కాలపరిమితితో లాభాలు, నష్టాలు జరుగుతాయి. బీసీ రిజర్వేషన్ల అంశం అందుకు చాలా భిన్నమైనది. అది, రాష్ట్ర ప్రభుత్వ సర్వే చెప్తున్న లెక్కల ప్రకారమే సగానికి పైగా జనాభాకు సంబంధించినది. అనేకానేక వెనుకబడిన కులాలతో నిమిత్తం గలది. ఒకసారి ఈ పని జరిగితే చిన్నపాటి బీసీ కులాలలో కొత్త స్పృహలు కలిగి, కొత్త డిమాండ్లు వచ్చి, వారికి కూడా అవకాశాలు లభించగలవని ఆ వర్గాలన్నీ ఆశగా ఎదురుచూస్తున్నవి. ఒకసారి రాజకీయ రిజర్వేషన్ల హెచ్చింపుతో మొదలైతే ఇతర రంగాలకు విస్తరించగలదని ఆశిస్తున్నది. అంతవరకెందుకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిన కామారెడ్డి డిక్లరేషన్‌నే చూద్దాం.


## బీఎన్ రెడ్డి పేరే పెట్టాలె..

'గోదావరి నీళ్లను చూసేంతవరకు నిద్రాహారాలు మానేస్తా' ఇది కేవలం రాజకీయ నినాదం కాదుబీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువు కాటకంలో చిక్కుకున్న లక్షలాది ప్రజల పక్షాన మాజీ ఎంపీ భీంరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్.రెడ్డి) బలిదానానికి సిద్ధమై చేసిన దీక్ష. ఆయన గుండెల్లో నిప్పులా రగిలిన ఆ పోరాట జ్వాల, ఈరోజు రాజకీయ పన్నాగాల ముందు మసకబారుతుండటం చరిత్రకు సిగ్గుచేటు. బి.ఎన్.రెడ్డి కేవలం ఒక రాజకీయ నాయకుడు కాదుబీ ఆయన ప్రజా జీవితంలో నిబద్ధతకు ఒక పాఠ్యపుస్తకం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తొలి ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యేగా మొదలుపెట్టి, నాగారం ఎమ్మెల్యేగా, ఆ తర్వాత మూడుసార్లు (మొత్తం 17 ఏండ్లు) మిర్యాలగూడ ఎంపీగా పనిచేసిన ఆయన ప్రస్థానం సేవకు, పోరాటానికి అంకితం చేయబడింది. తొలి దశ తెలంగాణ ఉద్యమ ప్రభంజనంలోనూ నిలిచి, గెలిచి తనదైన ముద్ర వేసుకున్నారు. తరిమెల నాగిరెడ్డి సభాపక్ష నాయకుడిగా రాజీనామా చేసిన వేళ ఆ పాత్రను భుజాన వేసుకొని ఆయన చేసిన కృషి.. నిజాయితీకి రాజీ లేదని నిరూపించింది. పదవులు తాత్కాలికమని, ప్రజా సమస్యల పరిష్కారాలు శాశ్వతమని నమ్మిన ఆయన.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) రెండో దశ ద్వారా 4.40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలనే లక్ష్యాన్ని తన జీవిత పరమావధిగా పెట్టుకున్నారు. పోరాటానికి ప్రామాణికం: నీటి కోసం నెరపిన ప్రజాపోరాటాలు, రాసిన ప్రతిపాదనలు, పత్రాల్లో దాగిన వేదన గోదావరి జలాల సాధనలో ఆయన చేసిన పోరాటం కేవలం సభల్లో మాట్లాడిన మాటలు కాదు, అది అధికారిక పత్రాల్లో, లెక్కల్లో నిక్షిప్తమై ఉంది. ముఖ్యంగా అందులో ఒకదాన్ని పరిశీలిస్తే, 2001 మార్చి 15న నాటి కేంద్రమంత్రి ఎం.వెంకయ్య నాయుడుకి రాసిన లేఖ ఆయన కృషికి తిరుగులేని ఆధారం. 1996లోనే పునాది వేసినా, పనులు మాత్రం 63వ కిలోమీటర్ వద్దే ఆగిపోయాయని, కేంద్ర జల కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఉన్నా, సాంకేతిక అంశాల సాకుతో కావాలనే అధికారులు ఆలస్యం చేస్తున్నారని ఈ లేఖలో ఆయన తన వేదనను వెళ్లగక్కారు. 'గట్టిగా పట్టుబట్టి, దీనికి ఒక తుది రూపం ఇవ్వండి' అంటూ కేంద్ర జోక్యాన్ని కోరిన ఆయన ఆర్తి, ఆ కరువు నేల పట్ల ఆయనకున్న అనుబంధానికి అద్దం పడుతుంది. 'గోదావరి నీళ్లు చూసి తీరుతా' అంటూ దృఢ సంకల్పాన్ని చాటారు. గోదావరి జలాలను 'మా హక్కు'గా సాధించుకునేందుకు ప్రభుత్వంతో, అధికారులతో, అడ్డుపడిన ప్రతి రాజకీయ శక్తితో ఆయన తిరుగులేని పోరాటం చేశారు. ఇటువంటి పోరాటం, త్యాగం చేసిన యోధుడి పేరును పక్కన పెట్టడం చరిత్రకు, ప్రజాస్వామ్యానికి చేసే ద్రోహమే. చరిత్రను తుడిచేస్తున్న రాజకీయ పరాకాష్ఠ: బి.ఎన్.రెడ్డి నిస్వార్థ సేవ, అలసట లేని పోరాట ఫలితాలను అనుభవిస్తున్న నేటి పాలకులు%ౌ% ఆ ఫలాన్ని అందించిన ప్రదాత పేరునే తుడిచిపెట్టాలని చూడటం అత్యంత శోచనీయం. గోదావరి జలాలు రావాలంటే బీఎన్‌రెడ్డికే ఓటు వేయాలని గోడల మీద ఉన్న నినాదాలను చదివానని కేసీఆర్ తిరుమలగిరి సభలో ప్రస్తావించారు. ఈ ప్రాంతమంతా పోరాటాల గడ్డ, ఈ ప్రాంతానికి నీళ్లు రావాలని భీం రెడ్డి తపించారని కేసీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీరాంసాగర్ రెండో దశ నుంచి నల్లగొండకు కేసీఆర్ నీళ్లు వదిలిన ఘటనను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉన్నది. చరిత్ర తెలుసుకోకుండా, కేవలం కార్యకర్తల కరతాళ ధ్వనుల కోసం, అధికారిక పార్టీ మనుగడ కోసం ప్రకటనలు చేస్తూ, చరిత్రను వక్రీకరించడం తెలంగాణ ముఖ్యమంత్రికి తగదు. దశాబ్ద కాలం పాటు ఎమ్మెల్యేగా, పదిహేడేండ్ల పాటు ఎంపీగా ప్రజల కష్టాలు తీర్చేందుకు అంకితమైన ఒక త్యాగమూర్తికి ఇంతకుమించిన అన్యాయం, ఆయన అభిమానులకు అవమానభారం ఇంకొకటి ఉండబోదు. న్యాయాన్ని నిలబెట్టండి: గోదావరి జలాల కోసం బి.ఎన్. రెడ్డి చేసిన పోరాటాన్ని,



ఆయన గుండె కదలికను గౌరవించడం నేటి ప్రభుత్వ నైతిక బాధ్యత. ఈ నేలకు నీళ్లు అందించడానికి ఆయన చేసిన ప్రతి శ్వాస, ప్రతి అడుగూ నేడు మనకు రుణపడి ఉన్నాయి. ఆయన చూపిన మార్గాన్ని, ఆయన చేసిన కృషిని గౌరవించాలంటే%ౌ% గోదావరి జలాల సాధనకు అసలు కారకులైన, నిజమైన ప్రదాత అయిన భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు మాత్రమే దీనికి సరైనది. చరిత్రను వక్రీకరించే ఎలాంటి అనైతిక ప్రకటనైనా తక్షణమే ఉపసంహరించుకోవాలి. సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యుడైన ఆ మహనీయుడి నిజమైన చరిత్రను గౌరవించి, న్యాయాన్ని నిలబెట్టాలని కోరుకుందాం. నీళ్ల కోసం నిప్పులా పోరాడిన మహనీయుడు బి.ఎన్. రెడ్డి ఆత్మకు శాంతి కలిగించాల్సిన, గౌరవాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఈ సమాజంపైనే ఉన్నది. ఈ పాలకులు జీవోల ద్వారా పేరు కబ్జా పెట్టాలని చూస్తున్నారు కానీ, కేసీఆర్ నీళ్లు పారించిన రోజే తుంగతుర్తి రైతాంగం ఎస్సారెస్పీ కాలువకు బీఎన్‌రెడ్డి పేరును బోర్డుపై రాసి పెట్టారు.

## మొలకలను ఇంట్లోనే ఇలా సులభంగా తయారు చేయండి.. వీటిని తినే విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!



మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అనేక బలవర్ధకమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మొలకలు కూడా ఒకటి. పెసలు, పల్లీలు, శనగలు తదితర గింజలను నీటిలో నానబెట్టి వాటితో మొలకలను తయారు చేస్తారు. మొలకలు చాలా బలవర్ధకమైన ఆహారంగా చెప్పవచ్చు. కానీ చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఆసక్తిని చూపించరు. మొలకలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మొలకలను చాలా మంది సాధారణంగా బయట కొంటుంటారు. కానీ కాస్త శ్రమిస్తే వీటిని ఇంట్లోనే మనం ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. మొలకలను తయారు చేసేందుకు పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. అన్ని రకాల గింజలను కొంత మోతాదులో తీసుకుని అన్నింటినీ కలిపి చాలా సులభంగా మొలకలను తయారు చేయవచ్చు.

**మొలకల తయారీ ఇలా..**

ఆయా గింజలను తీసుకుని శుభ్రంగా కడిగి వాటిని ముందుగా 8 నుంచి 10 గంటల పాటు నీటిలో నానబెట్టాల్సి ఉంటుంది. తరువాత వాటిని నీటి నుంచి తీసి శుభ్రమైన వస్త్రంలో ఉంచి చుట్టాలి. అనంతరం వాటిని ఒక పాత్రలో ఉంచి మీద మూత పెట్టాలి. 24 నుంచి 48 గంటల పాటు వేచి చూస్తే ఆ గింజలకు మొలకలు వస్తాయి. తరువాత వాటిని తీసి మళ్లీ కాస్త కడిగి అనంతరం వాటిని తినవచ్చు. ఇలా ఇంట్లోనే సులభంగా మొలకలను తయారు చేసుకోవచ్చు. అయితే మనం ఎంచుకునే గింజలను బట్టి అవి మొలకలుగా మారేందుకు సమయం పడుతుంది. పల్లీలు, పెసలు, శనగలు దాదాపుగా ఒకే సమయంలో మొలకలుగా మారుతాయి. కనుక వీటిని అన్నింటినీ ఒకేసారి నానబెట్టి ఒకేసారి మొలకలుగా మార్చేందుకు వస్త్రంలో చుట్టి ఉంచవచ్చు. కానీ ఇతర గింజలకు మాత్రం ఇంకాస్త ఎక్కువ సమయం పడుతుంది. కనుక అలాంటి గింజలను విడిగా నానబెట్టి మొలకలుగా మార్చాల్సి ఉంటుంది.

**మొలకలను తినే విషయంలో..**

మొలకలను నేరుగా తినేందుకు కొందరు ఇష్టపడరు. అలాంటి వారు మొలకలను పెనంపై కాస్త వేయించి ఉప్పు, కారం లేదా మిరియాల పొడి వంటివి చల్లి తినవచ్చు. లేదా సలాడ్ రూపంలో మొలకలను తయారు చేసి తినవచ్చు. అయితే మొలకలను ఎట్టి పరిస్థితిలోనూ శుభ్రంగా కడిగిన తరువాతే తినాల్సి ఉంటుంది. సాధారణంగా మొలకలు బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి.